# MUTYAM (ముత్యం)

Community news website (www.mutyam.in) సంఘం వార్తల వెబ్‌సైట్





RNI Regn NO: APTEL/2015/64880

పద్మాంజలి మాస పత్రిక

సంపుటి :09 సంచిక : 08 డిసెంబర్ - 2024

PadmanJale Telugu Monthly



సంపాదకులు

బుస్సా వెంకటసుబ్బయ్య.

అసోసియేట్ ఎడిటర్

బి.యశ్వంత్ కుమార్

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్

బుస్సా చెన్నయ్య


లోపల పేజీల్లో


భగవద్గీత ఆశాకిరణం ... 4 వ పేజీలో

పద్మావతి పరిణయం ... 6 వ పేజీలో

పద్మావతి కి పుట్టింటి లాంచనాలు .. 7 వ పేజీలో

కార్తీక వనభోజనాలు ... 8 వ పేజీలో

విదేశాలకు చేనేత వస్త్రాలు ... 12 వ పేజీలో

అదీ సంగతి ...18 వ పేజీలో

నీతికథ ... 19 వ పేజీలో

వనితాంజలి ... 20 వ పేజీలో

ఔనునిజమే ...22 వ పేజీలో

ఆరోగ్యాంజలి ... 23 వ పేజీలో

భగవద్గీత ... 32వ పేజీలో

రాశిఫలాలు .. 34వ పేజీలో


**గమనిక**

"పద్మాంజలి" పత్రిక చందాదారులు కొందరు అడ్రసుల తప్పులు, ఇచ్చిన అడ్రసు నుంచి మారడం లాంటి కారణాల వల్ల మేము పంపిన పత్రికలు మాకే వెనక్కు వస్తున్నాయి. ప్రతి నెల 15వ తేది లోగా పత్రిక మీకు చేరనట్లయితే దయచేసి మాకు 25వ తేదిలోగా తెలియచేయ గలరు. అడ్రసులు సవరించి పంపుతాము.

BUSSA VENKATASUBBAIAH

## ఎవరూ మీరు అనుకున్నట్లు ఉండరు

మనిషి జీవిస్తున్నాడు కానీ జీవించడం తెలియదు. మనిషి పని చేస్తున్నాడు కానీ ఏ పని చేయాలి ఏ పని చేయకూడదు అని తెలియదు. అర్జునుడు శ్రీకృష్ణుణ్ణి తన గురువుగా స్వీకరించి తన తక్షణ కర్తవ్యమేమిటో తెలుపమని వేడుకున్నాడు. కార్పణ్యదోషో పహతస్వభావః పృచ్ఛామి త్వాం ధర్మ సమ్మూఢచేతాః యచ్ఛ్రేయః స్యాన్నిశ్చితం బ్రూహి తన్మే శిష్యస్తేహం శాధి మాం త్వాం ప్రపన్నమ్"నా కర్తవ్యం ఏమిటో నాకు తెలియడం లేదు. ఆందోళన, పిరికితనం నన్ను ఆవహించాయి. నేను నీ శిష్యుణ్ణి, నీకు శరణాగతుణ్ణి. నాకు నిజంగా ఏది శ్రేయస్కరమో దాన్ని ఉపదేశించు" అని ప్రార్థించాడు. జీవితంలో ఎన్నో సవాళ్ళు ఎదురవుతూ ఉంటాయి. వాటిని ఎదుర్కోవాలంటే, ప్రామాణిక పరంపరకు చెందిన ఆచార్యుణ్ణి ప్రతి ఒక్కరూ తమ ఆధ్యాత్మిక గురువుగా స్వీకరించవలసిన అవశ్యకతను పై సందర్భం సూచిస్తుంది. అటువంటి ఆచార్యుడు కచ్చితంగా విశుద్ధ కృష్ణ భక్తుడై ఉండాలి. భగవద్గీత విన్న అర్జునుడు దృఢ నిశ్చయుడై, మనస్సులో ఉప్పొంగిన ఉత్సాహంతో... ధనుస్సు చేతపట్టి నిలచి, వీరోచితంగా పోరాడాడు. విజయాన్ని సాధించాడు. అర్జునుణ్ణి తన కర్తవ్యం వైపు నడిపించేలా భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పినదేమిటి? భగవద్గీతలో శ్రీకృష్ణుడు అస్త్ర శస్త్రాల గురించి గానీ, యుద్ధ నైపుణ్యాల గురించి గానీ ప్రస్తావించలేదు. మన నైపుణ్యాలు, నేర్పరితనం లాంటివేవీ... మన జీవితంలో ఎదురయ్యే ఆత్రుత, ఆవేదనల నుంచి మనల్ని కచ్చితంగా రక్షించగలవని చెప్పలేమనడానికి ఇదే నిదర్శనం. అర్జునుడికి కృష్ణుడు ఉపదేశించింది... జీవిత సత్యాల గురించి. తద్వారా, ఉన్నత జీవన విధానాల పట్ల అర్జునునికి ఉన్న అపోహలను కృష్ణుడు మార్చేశాడు. ఈ దేహం మనం కాదు, మనమంతా ఆత్మ స్వరూపులం అంటూ మానవ చరిత్రలోనే మొట్టమొదటి సారిగా శ్రీకృష్ణుడు భగవద్గీతలో జీవుని నిజమైన స్వరూపాన్ని గురించి వివరించాడు. సమస్త జీవులు ఆధ్యాత్మిక స్వరూపాలని, అయితే ప్రస్తుతం ఈ భౌతిక దేహంలో బంధితులై జీవిస్తున్నారన్న సత్యాన్ని బోధించాడు.

పకృతి జీవజాతితో సమానంగా మానవజాతి మనగడ సాగిస్తుంది. అయితే మానవులు కట్టుబాట్లు పెట్టుకున్నారు. పేరుకు మాత్రమే కానీ అన్ని జీవుల మాదిరి గానే మానవుడు బ్రతకాలని కోరుకుంటున్నారు. మనిషి కట్టుబాట్లలో ఉన్న మనసు మాత్రం పకృతి పరంగానే సంచరిస్తుంది. మానవ జాతిలో ఎవరిని నమ్మకూడదు, ఎవరిని ప్రేమించకూడదు, ఎవరిపై నమ్మకాలు పెట్టుకోకూడదు. ఎక్కువ ఎందుకంటే అందరూ మోసం చేసేవారు అందరూ వదిలి వెళ్ళిపోయేవారు కన్నతల్లి అయినా ఎవరైనా మోసం చేయవచ్చు. కన్న తండ్రి అయిన ఎవరైనా మోసం చేయవచ్చు, అన్నదమ్ములైన మోసం చేయవచ్చు, అక్క చెల్లెలు అయినా మోసం చేయవచ్చు, భార్య కూడా మోసం చేయవచ్చు, భర్త కూడా మోసం చేయవచ్చు బిడ్డలు కూడా మోసం

For full details click here

# పద్మాంజలి - పద్మశాలి మాస పత్రిక - DEC'2024- బుస్సా వెంకటసుబ్బయ్య editor

## Padmanjali - December '2024


